# చిత్రాల ప్రేమ కథ ★

రచన :
శ్రీ సి. రాజారెడ్డి.

అనగనగా ఒక 'పట్నవాసం'. అక్కడ ఒక 'పెద్దిల్లు - చిన్నిల్లు' వున్నాయి. చిన్నింట్లో 'రాము' అను 'గుణవంతుడు' వుండేవాడు అతనికి 'బంగారు చెల్లులు' 'సీతామాలక్ష్మి' అందాలరాశి. 'ఏది పాపం ఏది పుణ్యం' కూడా తెలియని 'పదహారేళ్ళ వయస్సు'గల 'అమాయకురాలు' అయిన చెల్లులు వుంది.

ఒకరోజు ఉదయాన గుమ్మంముందు నిలుచుని తననే చూస్తున్న 'లాయర్ విశ్వనాథ్' గారి 'ముద్దులకొడుకు' 'కుమారరాజా'ను చూచి అమాంతం ప్రేమించింది. 'ఊర్వశీ నీవే నా ప్రేయసీ' ఐ లవ్ యూ' అన్నాడు కుమారరాజా. ఆమె బుగ్గల్లో 'ఎర్ర గులాబీలు' పూచాయి, నా పేరు ఊర్వశి కాదు అంది ఆ 'గడుసు అమ్మాయి' తర్వాత వారు 'ప్రేమకు మేమే వారసులం' అంటూ 'ప్రేమ లేఖలు' రాసుకోసాగారు.

ఆ తర్వాత 'భలే మోసానరంగా' అంటూ 'చిలకాగోరింక'ల్లాగా చెట్టాపట్టా లేసుకుంటూ పార్కుల్లో, పచ్చిక బయళ్ళలోనూ కలుసుకొని డ్యూయెట్లు పాడుకోసాగారు. ఈ విధంగా వాళ్ళ ప్రేమ 'మూడు పూవులు - ఆరు కాయలు'గా వర్ధిల్లసాగింది. సీతా 'పంచభూతాలు' 'సాక్షి'గా మనది 'అమరప్రేమ' మన ప్రేమ విషయం రేపే మా నాన్నకు చెప్పి 'పెళ్ళిరోజు' నిర్ణయించమంటాను అన్నాడు రాజా.

'సీతామాలక్ష్మి' 'కుమారరాజా'లు 'కలసిన మనసుల' కథ తెలిసి, 'లాయర్ విశ్వనాథ్' గారు 'సింహగర్జన' చేశారు. నేనేమన్నా 'అమాయకుణ్ణి' అనుకొన్నావా! నీవు ప్రేమించాను అనగానే 'డూడూ బసవన్న' అని తల వూపటానికి. నా లాంటి 'లక్షాధికారి' కోడలుగా ఈ 'స్వర్గసీమ'లో అడుగుపెట్టాలంటే కట్నంగా ఒక లక్ష ఇస్తే ఒప్పుకొంటాను. లేకపోతే వీల్లేదని కేకలు వేసి 'లక్ష్మీపూజ' చేసుకోసాగారు.

'కుమారరాజా' 'సీతామాలక్ష్మి'ని కలుసుకొని లక్ష్మి మన ప్రేమ 'కంచికి చేరిన కథ' ఏది ఏమైనా నేను 'నిన్నే పెళ్ళాడుతా' లేకపోతే నీ పేరున 'ప్రేమనగర్' కట్టించి అందులో 'ఒక చల్లని రాత్రి' విషం త్రాగి చచ్చిపోతాను. లక్ష రూపాయలతోనే 'ఇంటి కోడలు' రావాలని మా 'కన్నవారి కలలు' నేనేం చేయను, 'నాలాగా ఎందరో' అని విలపించాను. అప్పుడు 'సీతామాలక్ష్మి' విలపించుచూ 'ప్రేమపక్షులు' ఒకటవడానికి 'అనుగ్రహం' లేదని వగచి దిగులుతో మంచమెక్కింది. ఇంటికి వచ్చిన అన్న 'రాము' చెల్లెలు ఎందుకు దిగులుగా వుందా అని విస్తుపోయాడు. ఆ తర్వాత 'సీతామా

---

కున్నంత స్వార్థం వుంది. రాజీపడని జీవితాలతో కలసి వుండడం కంటే, స్వేచ్ఛగా విడిపోవడం మీకు శ్రేయస్కరం. మీరు ఒకరిపై ఒకరి హత్య చేయించుకోడానికి నాకిచ్చిన ఫీజు ఆయిదు వేలూ ప్లస్ పదిహేను వేలు, మీ మూర్ఖత్వానికి గుణపాఠంగా తీసుకుంటున్నాను ఇక భవిష్యత్‌లో ఏనాడూ యిలాంటి ప్రయత్నాలు చేయవద్దు.

మీ కేమీ కాని
రాజా.


లక్ష్మి' ప్రేమ కథ విని, 'కోరికలే గుర్రాలైతే' ఇంతేనని విసుక్కున్నాడు.

ఆ తర్వాత చెల్లీ నీవు విచారించకు, 'రాము' ఎవడనుకొన్నాడో 'ఆ లాయర్ విశ్వనాథ్' కుమారుడేమిటి కోరుకుంటే నిన్ను 'జడ్జిగారి కోడలు' చేస్తా, 'కట్టెక్ కృష్ణ'నే తెచ్చి పెండ్లి చేస్తా నన్నాడు ఆవేశంగా.

వద్దు అన్నయ్యా! మా 'ప్రేమబంధం'ను తెంచకు. 'కుమార రాజా' 'నిండుమనిషి' 'దేవుడిచ్చిన భర్త'గా అతన్ని తప్ప ఎవర్ని తలచలేను. అంటూ ఏడ్చింది.

అందుకు 'ఎవడబ్బ సొమ్ము' అయినా సరే సంపాదించి లక్షకట్నం యిచ్చి నిన్ను 'కుమార రాజా' 'భార్య'ను చేస్తానమ్మా. నువ్వు ఏడిస్తే నేను చూడలేనమ్మా అని 'దీక్ష' బూనినాడు.

వెంటనే 'కేడీ నెంబర్ 1'గా మారి 'తుఫాన్ మెయిల్' ఎక్కి 'వజ్రాలవేట' సాగించి 'అందడు ఆగడు'గా అవతరించి, 'గమ్మత్తు గూఢచారులు' కళ్ళుకప్పి 'దొంగల దోపిడి'తో 'యమగోల' చేస్తూ ఒకరోజు దురదృష్టవశాత్తు 'సింహబలుడు' అయిన 'ఏజంట్ గోపి'కి చిక్కి 'కటకటాల రుద్రయ్య' లాగా జైలుకెళ్ళి 'ఖైదీ నెంబర్ 77' 'శిక్ష' అనుభవించి విడుదల అయ్యాడు. తరువాత అతని చెల్లెలి మాటలు మదిలో 'మేలుకొలుపు' కాగా 'బుద్ధిమంతుడు' అయి 'అడవి రాముడు'గా కట్టెలుకొట్టి, 'పూలరంగడు'గా పూలు అమ్మి, 'గాజుల కిష్టయ్య'గా గాజులు అమ్మి 'గోవుల గోపన్న'గా గోవులు


సాయినిక్
టాంక్ బనియన్లు

* చిరకాల మన్నిక.
* చక్కని అల్లిక.
* సరైన కొలత.

వీటికి ప్రసిద్ధి చెందినది.

ఏజెంట్లు లేని ఊళ్ళలో
ఏజెంట్లు కావలెను.


: వివరములకు :

SAINIK HOSIERY
GANGA NAGAR
TIRUPUR - 638 602

గాచి, 'నాటకాలరాయుడు'గా నాటకాలు వేసి, 'దసరా బుల్లోడు'గా దసరా వేషాలు వేసి 'కోటీశ్వరుడు' అయి 'యుగపురుషుడు'గా కీర్తి గడించి, వెంటనే 'సీతామాలక్ష్మి'కి లక్ష కట్నం ఇచ్చి 'కుమారరాజా'తో 'కల్యాణమంటపం'లో కల్యాణం జరిపించి, 'ముత్యాల పల్లకి'లో పూరేగించి 'ఏడడుగులు అనుబంధం' ఏర్పరచగా 'సీతామాలక్ష్మి' స్నేహితురాళ్లైన 'పక్కింటి అమ్మాయి' 'గంగ మంగ' 'విజయ' 'శారద' 'మీనా' 'జ్యోతి' 'గంగ యమున సరస్వతి' మొదలైన వాళ్ళంతా 'మంచికి మరో పేరు' మా అన్నయ్య సుమా. నీ బ్రతుకును 'బంగారు బొమ్మ'ను చేసిన 'మహాత్ముడు' అని పొగిడారు.

సీతా మనది 'జన్మజన్మల బంధం' నిన్ను నా జీవనజ్యోతి'గా చేసిన మీ అన్నయ్య ఋణం ఎలా తీర్చుకోను అన్నాడు 'కుమారరాజా'.

'సీతామాలక్ష్మి' 'మల్లెపూవు'లాంటి మనసు 'కార్తీక దీపంలా' వెలిగింది. వారి కాపురం 'పండంటి జీవితం' అయింది.



రాధాకృష్ణ మూవీస్ ప్రొడక్షన్స్ వారి "గువ్వల జంట" చిత్రంలో జయసుధ.

♦♦♦

# తెలుగు బాల

(బాలల నీతిశతకం)

ఆ. అణగిమణగి యుండు నన్ని తెల్సినవాడు
ఏమి తెలియ నతడు యెగురుచుండు
గాజుపొడి మెరియదె? కాంతి వంతముగాను
తెలిసి మసలుకొమ్ము తెలుగుబాల.

ఆ. గురువు లేని విద్య గుడ్డి విద్యనుచును
నిలను ఏకలవ్య తలచె కాదె?
ద్రోణబొమ్మ చేసి బాణ విద్యను పొందె
తెలిసి మసలుకొమ్ము తెలుగుబాల.

ఆ. పరుల ధనము, భూమి పడతుల హరియించి
కాల్చి గాల్చి విషము శస్త్రములతో
హతము చేయువార్ని యాతతాయులంద్రు?
తెలిసి మసలుకొమ్ము తెలుగుబాల.

ఆ. అరుగ తరుగబోదు బరువనిపించదు
మూర్ఖతనను మోహము నును తరుము
ఆదరించు, యిచ్చు యానందమును విద్య
తెలిసి మసలుకొమ్ము తెలుగుబాల.

ఆ. విరులతోను హరునికి శిరము చేరియుండు
మునిగె గంగలో తనివితీర
యాశ్రయమును బట్టి నవకోమలగు పనుల్
తెలిసి మసలుకొమ్ము తెలుగుబాల.

ఆ. పురిటిబోను నుండి తొలగించినంతనె
మేలు మరచి కీడు తలపలేదె?
క్రూర చిత్తులందు కూరిమియుండునా?
తెలిసి మసలుకొమ్ము తెలుగుబాల.

—రాయప్రోలు వామనమూర్తి.